ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.10.2023 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు తేదిలను భారత ఎన్నికల సంఘం ఇప్పుడు ప్రకటిస్తుంది. మరిన్ని వివరాలు అందవలసి ఉంది.
2. టాంజానియా అధ్యక్షు రాలు సామియా సులుహు హసన్ - ప్రధానమంత్రి నరేంద్రమోదీ ల మధ్య కొత్త ఢిల్లీలో ఈరోజు ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి.
3. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు నుంచి నాలుగు రోజుల పాటు ఇటలీ, ఫ్రాన్స్ దేశాలలో పర్యటిస్తారు.
4. ఆఫ్ఘనిస్తాన్ లో సంభవించిన శక్తిమంతమైన భూకంపాలలో మృతుల సంఖ్య 2,400 కి పెరిగింది.
5. ఐసిసి ప్రపంచ కప్ క్రికెట్ పోటీల లో భాగంగా ఈరోజు హైదరాబాద్ లో న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తో తలపడుతుంది.

## ECI- DATES:

రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరం అనే 5 రాష్ట్రాల ఎన్నికలకు ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈరోజు అసెంబ్లీ ఎన్నికల తేదిలను ప్రకటిస్తున్నారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమీషనర్ రాజీవ్ కుమార్ , ఎన్నికల కమీషనర్లు అనూప్ చంద్ర పాండే , అరుణ్ గోయల్ ఇప్పుడు న్యూఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మరిన్ని వివరాలు అందవలసి ఉంది. ఎన్నికల తేదీలు ప్రకటించిన దగ్గర నుంచి అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రానుంది. ఎన్నికల సంఘానికి సంబంధించిన అనేక బృందాలు

ఇటీవల ఈ రాష్ట్రాలను సందర్శించాయి. ఛత్తీస్ గఢ్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలో ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయి. మిజోరాం శాసనసభ గడువు డిసెంబర్ లోనూ , ఇతర రాష్ట్రాల శాసన సభల పదవీకాలం జనవరిలో ముగియనున్నాయి. తెలంగాణాలో 119, ఛత్తీస్ గఢ్ లో 90, మిజోరాం లో 40, మధ్యప్రదేశ్ లో 230, రాజస్థాన్ లో 200 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి ఓటర్ల జాబితాను పారదర్శకంగా తప్పులు లేకుండా ఖరారు చేశామని చెప్పిన ఎన్నికల ప్రధాన కమీషనర్ , యువ ఓటర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించామని, 60 లక్షల మంది యువజనులు తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోనున్నారనీ చెప్పారు.

NSD

**TANZANIAN PREZ- INDIA**

టాంజానియా అధ్యక్షురాలు సామియా సులుహు హసన్ ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ సమావేశంలో ఇరుపక్షాల మధ్య వివిధ రంగాల్లో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం టాంజానియా అధ్యక్షు రాలు నిన్న న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఆమె గౌరవార్థం ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము లాంఛనంగా స్వాగతం పలుకుతారు . టాంజానియా అధ్యక్షురాలు రాజ్‌ఘాట్‌లో జరిగే మహాత్మునికి పుష్పాంజలి కార్యక్రమంలో పాల్గొంటారు. టాంజానియా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమె భారత్‌కు రావడం ఇదే తొలిసారి అని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. టాంజానియా నుండి మన దేశానికి 8 సంవత్సరాల తరువాత అధ్యక్ష స్థాయి పర్యటన జరుగుతోంది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య చారిత్రాత్మక , స్నేహపూర్వక సంబంధాలను మరింత ఉత్తేజం ఇస్తుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన అనంతరం సామియా సులుహు హసన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కూడా సమావేశం కానున్నారు. టాంజానియా అధ్యక్షురాలు సమియా సులుహు హసన్ గౌరవార్థం రాష్ట్రపతి అధికారక

పూర్వక విందును కూడా ఏర్పాటు చేస్తారు. రేపు, టాంజానియా అధ్యక్షురాలు కొత్త ఢిల్లీలో జరిగే వాణిజ్యం, పెట్టుబడి ఫోరమ్‌లో పాల్గొంటారు.

NSD

**RAJNATH VISIT:**

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈరోజు నుంచి 4 రోజుల పాటు ఇటలీ ఫ్రాన్స్ దేశాలలో పర్యటిస్తారు. రెండు దేశాల పర్యటనలో భాగంగా మొదటి విడతలో మంత్రి ఇటలీ రక్షణ మంత్రి గీడో crisetto ని రోమ్ లో కలుసుకుంటారు . భారత ఇటలీ దేశాల మధ్య సంబంధాలను ఈ ఏడాది మార్చిలో ఇటలీ ప్రధానమంత్రి భారత సందర్శించిన సందర్భంగా వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచారు. ఫ్రాన్స్ మంత్రితో కలిసి రాజ్ నాథ్ సింగ్ ప్యారిస్లో ఐదవ వార్షిక రక్షణ చర్చలో పాల్గొంటారు . భారత్ , ఫ్రాన్స్ దేశాలు ఇటీవల వ్యూహాత్మక భాగస్వామ్య రజతోత్సవాన్ని జరుపుకున్నాయి , ద్వైపాక్షిక రక్షణ సంబంధాలు విస్తృతంగా ఉండడంతో పాటు ఇరు దేశాల మధ్య గణనీయమైన పారిశ్రామిక సహకారం ఉంది. రోమ్ లో పారిస్ లో రాజ్ నాథ్ సింగ్, రక్షణ పరిశ్రమ సీఈవోలు , వాణిజ్య దిగ్గజాలను కలుసుకుని పారిశ్రామిక సహకారానికి గల అవకాశాల గురించి చర్చిస్తారు.

**NSD**

## JAISHANKAR IFS DAY

భారత దౌత్య విధానం గణనీయమైన , నిజమైన మార్పులు తీసుకురాగలదన్న విషయాన్ని భారత G20 అధ్యక్ష బాధ్యత రుజువు చేసిందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. ఈరోజు ఇండియన్ ఫారెన్ సర్వీస్ దినోత్సవం సందర్భంగా IFS అధికారులకు సామాజిక మాధ్యమాల్లో శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆయన , ఎప్పటికప్పుడు మరింత క్లిష్టంగా, అనూహ్యంగా మారిపోతున్న ప్రపంచంలో భారత్ ఒక శక్తిగా ఆవిర్భవిస్తున్న దని, దీంతో తమ దేశానికి బాధ్యతలు మరింతగా పెరిగిపోతున్నాయని అన్నారు. దేశంలో ఇతర

వర్గాలు, వ్యవస్థల మాదిరిగా IFS కూడా, అమృత కాలంలో మన దేశ దార్శనికతకు స్పందిస్తుందని డాక్టర్ జయశంకర్ చెప్పారు.

NSD

**AFGHANISTAN:**

ఆఫ్ఘనిస్తాన్ లో సంభవించిన శక్తిమంతమైన భూకంపాల కారణంగా మృతుల సంఖ్య 2,400 కి పెరిగింది. కూలిపోయిన భవంతుల శిథిలాల్లో ఇంకా కొంత మంది చిక్కుకుని ఉండ డంతో సహాయ రక్షణ చర్యలు ముమ్మరం చే శారు. దీంతో మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని భావిస్తున్నారు. గత రెండు దశాబ్దాల్లో ఆఫ్గనిస్తాన్ లో ఇంత పెద్ద భూకంపం రావడం ఇదే మొదటి సారి. 465 ఇళ్ళు ధ్వంసం అయ్యాయని , 135 దెబ్బ తిన్నాయని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయం తెలియచేసింది. రిక్టర్ స్కేల్ పై 6.3 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం ప్రకంపన కేంద్రం హెరాత్ నగరానికి 40 కిలోమీటర్ల పశ్చిమాన ఉంది. భూకంపం అనంతరం మరో మూడు ప్రకంపనలు విధ్వంసం సృష్టించాయి. యూరప్, ఆసియా , భారత్ టెక్టానిక్ పొరల కు సమీపంలో ఉన్న ఆఫ్గనిస్తాన్ లో, ముఖ్యంగా హిందూ కుశ్ పర్వత శ్రేణిలో తరచూ భూకంపాలు వస్తుంటాయి. గత ఏడాది జున్ లో Paktika రాష్ట్రంలో 5.9 తీవ్రతతో వచ్చిన భూకంపంలో 1,000 మందికి పైగా మరణించారు.

NSD

**TELANGANA-EXTENSION OF TRAIN SERVICES**

ఆయా ప్రాంతాల్లోని ప్రయాణికులకు ప్రయోజనం కలిగేలా మరో 4 రైళ్లను పొడిగించేందుకు దక్షిణ మధ్య రైల్వే ఆమోదం తెలిపింది. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు ఉదయం సికింద్రాబాద్ స్టేషన్ లో కాజీపేట నుండి హడప్సర్ (పుణె) వరకు రైలును జెండా ఊపి ప్రారంభించారు. కర్నూలు-జైపూర్ , బోధన్-కరీంనగర్, రాయచూర్-నాందేడ్ రైళ్లను ఆయన ప్రారంభించారు. రేపటి నుండి జైపూర్ నుండి కాచిగూడ వరకు నడిచే జైపూర్ వీక్లి

ఎక్స్ ప్రెస్ ను ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు సిటీ వరకు , పూణే లోని హడప్సర్-హైదరాబాద్-హడప్సర్ ట్రైవీక్లీ ఎక్స్ ప్రెస్ ను భువనగిరి , జనగామ మీదుగా కాజీపేట వరకు , హెచ్ఎస్ నాందేడ్-తాండూర్-పర్భాని డైలీ ఎక్స్ ప్రెస్ ను రాయచూర్ వరకు , కరీంనగర్-నిజామాబాద్-కరీంనగర్ డైలీ ప్యాసింజర్ బోధన్ వరకు పొడిగించారు.

NSD

**FUR REV SIKKIM-FLOOD**

సిక్కింలో తాజా వరదలకు 10 మంది సైనిక సిబ్బందితో సహా 34 మంది మరణించారు. 105 మంది కనిపించకుండా పోయారు. 2563 మందిని కాపాడారు. 6847 మంది కి 28 శిబిరాలలో ఆశ్రయం కల్పించారు. 1381 ఇళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తీస్తా నది బేసిన్ లో ఆకస్మిక వరదల వల్ల 14 వంతెనలు కొట్టుకుపోయాయి. కాగా ఆకస్మిక వరదల్లో ఆచూకీ లేకుండా పోయిన సైనికుల కోసం గాలింపు కొనసాగుతోంది. భారత సైన్యానికి చెందిన త్రిశక్తి దళం సైనికుల కోసం గాలిస్తున్నారు. మొత్తం 23 మంది సైనికుల్లో ఒక సైనికుడిని ఈనెల 4 వ తేదీన కాపాడారు. ఇంతవరకు 8 మృతదేహాలను గుర్తించారు. Lachen, Lachung, Thangu ప్రాంతాల్లో చిక్కుకున్న 1700 మంది పర్యాటకులకు త్రిశక్తి దళాలు ఆహారం , మందులు , కమ్యూనికేషన్ సహాయం అందిస్తున్నాయి. వాతావరణం ప్రతికూలంగా ఉండడంతో ఈ పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు భారత సైన్యం అన్ని చర్య లు తీసుకుంటోంది.

NSD

**TELANGANA-EMPLOYEES HEALTH SCHEME**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య పథకం ( EHS) పరిధిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలు , పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉద్యోగుల ఆరోగ్య రక్షణ ట్రస్ట్ ( EHCT)ని ఏర్పాటు చేసింది. ఉద్యోగులు, పెన్షనర్లు వారి జీతాలు లేదా వేతనాలు లేదా పెన్షన్‌ల నుండి

ప్రతి నెలా నిర్దిష్ట మొత్తంలో EHCTకు చందా ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి నెల ట్రస్ట్‌కు సమానమైన నగదు వంతును అందిస్తుంది. EHCT ధర్మకర్తల మండలి విధాన పరమైన విషయాలపై ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది . రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం EHS కోసం CEOని నియమిస్తుంది. కొత్త ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు విధానాలకు సంబంధించిన వివరణాత్మక మార్గదర్శకాలు జారీ చేస్తారు.

NSD

**DAY CRICKET WORLD CUP:**

ఐసిసి ప్రపంచ కప్ క్రికెట్ పోటీలలో ఈరోజు హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తో తలపడుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. నిన్న చెన్నై లోని చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో భారత్, ఆస్ట్రేలియాను ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 200 పరుగుల విజయ లక్ష్యాన్ని భారత్ 41.2 ఓవర్లలో సాధించింది. విరాట కోహ్లీ, కె.ఎల్ రాహుల్ మధ్య నాలుగో వికెట్ కు **165** పరుగుల భాగస్వామ్యంతో భారత్ కు ఈ విజయం సిద్ధించింది. ముందు బ్యాటింగ్ చేసిన భారత్ 49.3 ఓవర్లలో 199 పరుగులకు ఆల్ అవుట్ అయింది. భారత జట్టులో రవీంద్ర జడేజా మూడు వికెట్లు తీసుకున్నారు. కెఎల్ రాహూల్ ని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ప్రకటించారు.

NSD

## ECI- DATES

The Election Commission (ECI) will today announce the assembly election schedule for the polls in 5 states- Rajasthan, Madhya Pradesh, Telangana, Chhattisgarh and Mizoram. In this regard, ECI will conduct a Press Conference at 12 noon in New Delhi. With the announcement of election dates, the code of conduct will come into force in all the states. Several teams of ECI have visited these states recently.

**<><>RAHISUDDIEN/0816**

## TANZANIAN PREZ- INDIA

President of Tanzania Samia Suluhu Hassan will hold bilateral dialogue with Prime Minister Narendra Modi in New Delhi today. During the meeting, Memorandum of Understandings - MoUs will be exchanged in various areas between the two sides. Tanzanian President arrived yesterday in New Delhi on a four day State visit to India at the invitation of the President Droupadi Murmu. Tanzanian President will be accorded a ceremonial welcome at the forecourt of Rashtrapati Bhawan today, and then she will participate in the wreath-laying ceremony to be held at the Rajghat.

Our correspondent reports that this is her first visit to India since the assumption of the office of President of Tanzania. A Presidential visit from Tanzania is taking place after a span of over 8 years, and this visit will further invigorate and strengthen the historic and friendly relations between the two countries. After holding bilateral talks with Prime Minister Modi, she will also meet President Droupadi Murmu. A state banquet will also be hosted by President Murmu in the honor of Tanzanian President Samia Suluhu Hassan. Tomorrow, Tanzanian President will participate in a business and investment forum in New Delhi.

**<><>Rahisuddien/Anand/0706**

**RAJNATH VISIT**

Raksha Mantri Rajnath Singh will be on a four day visit to Italy and France from today. During the first leg of his two-nation visit, the Raksha Mantri is scheduled to meet Italian Defence Minister Guido Crosetto in Rome. The relationship between India and Italy were elevated to Strategic Partnership in March 2023 during the visit of the Italian Prime Minister to India. During the second and final leg, Mr. Rajnath Singh will conduct the 5th Annual Defence Dialogue with his counterpart, French Minister of Armed Forces Mr Sebastien Lecornu in Paris. India and France recently celebrated 25 years of Strategic Partnership. Both countries enjoy a deep and wide-ranging bilateral defence relationship, including significant industrial cooperation. In both Rome and Paris, the Raksha Mantri will also interact with the defence industry CEOs and senior representatives to discuss potential opportunities for industrial cooperation.

**<><>Rahisuddien/0728**

**JAISHANKAR IFS DAY**

External Affairs Minister Dr S Jaishankar today said that the G20 Presidency has demonstrated that Indian diplomacy can make a real difference. In a social media post, Dr Jaishankar extended his greetings to IFS officers on the occasion of Indian Foreign Service Day. He said that as India rises in a more complex and unpredictable word, their responsibilities grow by the day. He expressed confidence that like the rest of the nation, the IFS too will respond to the vision of Amrit Kaal.

**<><>Suparna/Mail/0838**

**TELANGANA-EMPLOYEES HEALTH SCHEME**

Telangana State government has decided to implement a cashless health insurance scheme for government employees, their families and pensioners who are covered under Employees Health Scheme (EHS). The state government formed the Employee Health Care Trust (EHCT) yesterday. Employees and pensioners will contribute to the EHCT, a specified amount each month, to be deducted every month from their salaries or remunerations or pensions. The state Government will also make an equal matching contribution to the Trust each month. The Board of Trustees of EHCT will make recommendations to the Government on policy matters and the State government in the coming days will appoint a CEO for EHS. Detailed guidelines for modalities of implementation of New Employees' Health Scheme will be issued.

**<><>M. S. Lakshmi/Hyderabad/Mail/0626**

**REV. TELANGANA-EXTENSION OF TRAIN SERVICES**

Union Tourism Minister G. Kishan Reddy today flagged-off the extended service of Kazipet to Hadapsar (Pune) express train at Secunderabad Station. He also virtually flagged-off the Kurnool-Jaipur extended train besides Bodhan-Karimnagar, Raichur-Nanded extended trains on the occasion. Speaking on the occasion, the Minister said the Union Government is committed for extending train services to all major cities and towns in Telangana. He said, Cherlapalli Train Terminal will be ready by January next year, which will improve the services for rail passengers in the state.

**<><>M S Lakshmi/Hyderabad/Mail/1109**

**FUR REV SIKKIM-FLOOD**

In Sikkim, death toll from flash floods has gone up to **34** including **10** Army personnel. According to Sikkim State Disaster Management Authority (SSDMA) 105 people are still missing. 2563 people have been rescued so far and around 6847 persons have taken shelter in 28 relief camps. A total of **1381** houses were severely damaged. **Due to flash floods in the Teesta River basin, 14 bridges had washed away.** Troops of TriShakti Corps of Indian Army continue to search for the missing soldiers. Troops are also providing assistance to 1700 tourists stranded in areas of Lachen, Lachung, Thangu and Chungthang in North Sikkim. Food, medical aid, communication facility is being provided. With the weather remaining inclement, Indian Army is making all efforts to keep the Tourists safe till they are evacuated. **Around 6505 persons have taken shelter in 26 relief camps.** The Inter-Ministerial Central Team (IMCT) under the Ministry of Home, Government of India, is in the state to evaluate damages caused by natural calamities.

**<><>Usha Sharma/Dilli Ram Dulal/Gangtok/Mail/1125 hrs**

**AFGHANISTAN QUAKE**

In Afghanistan, death toll from strong earthquakes has risen to over 2,400 as search and rescue efforts continue amid reports that some people may be trapped under collapsed buildings. It was one of the deadliest earthquakes to strike the country in two decades. UN Office for the Coordination of Humanitarian Affairs said at least 465 houses had been reported destroyed and 135 were damaged. The 6.3 magnitude quake struck about 40km from the western city of Herat on Saturday. Many buildings were damaged, trapping people under rubble and there were at least three powerful aftershocks. Afghanistan is frequently hit by earthquakes - especially in the Hindu Kush mountain range as it lies near the junction of the Eurasian and Indian tectonic plates. In June last year, the province of Paktika was hit by a 5.9 magnitude quake which killed more than 1,000 people and left tens of thousands homeless.

**<><>cb/net/0702 HRS**

**REV. FLIGHT CANCELLED**

Air India has cancelled its flights to and from Tel Aviv till 14th of October. In a social media post the airline said today that its flights to and from Tel

Aviv will remain suspended **till Saturday** for the safety of passengers and crew. **The airline also said that it will extend all possible support to passengers who have confirmed bookings on any flight during this period.** Israel came under attack by Hamas militants yesterday and since then both sides are engaged in fighting in which scores of people have been killed.

ANAND/J P G / NET / 1648 HRS

**DAY CRICKET WORLD CUP**

In ICC ODI Men's World Cup Cricket, New Zealand will take on Netherlands at Rajiv Gandhi International Stadium in Hyderabad today. The match will begin at 2pm IST. Last night, India beat Australia by 6 wickets in their first game of World Cup 2023 at the MA Chidambaram Stadium, Chennai. Chasing a target of 200 runs set by Australia, India made 201 runs for the loss of four wickets in 41.2 overs. Virat Kohli scored 85 and KL Rahul made unbeaten 97 to help India register a win. KL Rahul was declared Player of the Match.

**<><><>BIMAL/SUDHIR/NET/1006 HRS**